# మిర్చి దిగుబడుల్లో రారాజు

# మాక్స్ సీడ్స్ వారి

# మీనాక్షి

## తెలంగాణ సీడ్స్, ఫెర్టిలైజర్స్ అధినేత గూడెపు నాగరాజు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రస్తుత మిరప సీజన్‌లో రైతుల నమ్మకాన్ని నిలబెడుతూ..మ్యాక్స్ అగ్రి జెనిటిక్స్ ప్రయివేటు లిమిటెడ్ వారి హైబ్రిడ్ మిరప విత్తనాలు మీనాక్షి అనే రకం మిర్చి విత్తనాలు రైతులకు అధిక దిగుబడులు అందిస్తూ అన్నింటికన్నా నాణ్యమైన దిగుబడులు అందిస్తోందని ఖమ్మంలోని గుంటుమల్లేశ్వర సామి ఆలయ సమీపంలో ఉన్న తెలంగాణ సీడ్స్, ఫెర్టిలైజర్స్ అధినేత గూడెపు నాగరాజు అన్నారు. మీనాక్షి సీడ్స్‌ను సాగుచేసిన ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాకు చెందిన గిరిజన రైతు బానోత్ చంటికి చెందిన వ్యవసాయ మిర్చి క్షేత్ర ప్రదర్శన శుక్రవారం జరిగింది. తెలంగాణ సీడ్స్, ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాక్స్ అగ్రి జెనిటిక్స్ ప్రయివేటు లిమిటెడ్ తరపున ఏరియా సేల్స్ మేనేజర్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన వందలాది మంది రైతులను ఉద్దేశించి గూడెపు నాగరాజు మాట్లాడుతూ... ఈ సీజన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో మిర్చి సాగు చేసిన రైతులకు కొంత ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయని అన్నారు. వివిధ వైరస్ తెగుళ్లు, ప్రతికూల వాతావరణంలో రైతులు ఇబ్బందుల పాలైన పరిస్థితుల్లో మాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలు అత్యధిక దిగుబడులు సాధించాయని అన్నారు. రైతులు నమ్మకంతో సాగు చేసిన మీనాక్షి మిరప విత్తనాలు ఎకరాకు అనుకున్న స్థాయికి మించిన దిగుబడులు వస్తున్నాయని అన్నారు.

**భారీగా కదిలొచ్చిన రైతులు...**

తెలంగాణ సీడ్స్, ఫెర్టిలైజర్స్ అధినేత నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన మాక్సి అగ్రి జెనిటిక్స్ ప్రయివేటు లిమిటెడ్ వారి మీనాక్షి మిరప విత్తన ప్రదర్శకు ఖమ్మం రూరల్ మండలం, మహబాద్ జిల్లాకు చెందిన వందలాది మంది రైతులు తరలివచ్చారు. ప్రధానంగా ఆరెకోడు తండా, దుబ్బతండా, హరిశ్చంద్ర తండ, మన్నెగూడెం, సంకీస, గన్యాతండ, బోడసామ్యతండ, లింబ్యాతండ, తీర్దల, జాన్‌బాద్ తండ, జోగ్యతండ, బోడ్యాతండ, రేకుల తండ, సాధుతండ, మోతుగడ్డ తండ, దాన్యతండ, ఎంకే తండ, బొడ్రాయి తండ, డాక్యాతండ, మంగళగూడెం, లకావత్‌తండ, జాన్‌బాద్ తండ, పడమటి తండ, మద్దివారి గూడెం, దుబ్బతండ, లచ్చతండ, హర్యాతండ తదితర ప్రాంతాలనుండి వందలాది మంది రైతులు భారీగా తరలివచ్చారు.

**ఆదర్శ రైతు బానోత్ చంటి దంపతులకు సత్కారం..**

మీనాక్షి మిరప విత్తనాలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించిన గిరిజన యువరైతు బానోత్ చంటి దంపతులకు తెలంగాణ సీడ్స్ అధినేత నాగరాజు, మ్యాక్స్ కంపెనీ ఏఎస్ఎం నారాయణ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రైతు చంటి మాట్లాడుతూ..తెలంగాణ సీడ్స్‌తో తనకు కొన్ని సంవత్సరాలుగా అనుబంధం ఉందన్నారు. నాణ్యత, నమ్మకం తెలంగాణ సీడ్స్‌కు సొంతమన్నారు. మిరప రైతులు ఇబ్బందులు పడిన ఈ సీజన్‌లో కూడా మీనాక్షి విత్తనాలు మిర్చి దిగుబడుల్లో మంచి నమ్మకమైన దిగుబడులు సాధించామన్నారు. మంచి దిగుబడులు ఇచ్చే మీనాక్షి సీడ్స్ విత్తనాలు తమకు అందించిన గూడెపు నాగరాజుకు రైతు చంటి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ..రైతు సంక్షేమమే మా ద్యేయమని అన్నారు. తమ షాపు నుండి అన్ని మేలైన బ్రాండెడ్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా మాక్స్ సీడ్స్, కార్తికేయ సీడ్స్, ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్, సిగ్నస్ సీడ్స్, సింజెంట సీడ్స్, అజిత్ సీడ్స్, జిదాల్ సీడ్స్, ఈగల్ సీడ్స్, డీఫ్లోరో సీడ్స్, నవధాన్య సీడ్స్, ఎలైట్ సీడ్స్, వేద సీడ్స్, నాథ్ సీడ్స్, రాయల్ సీడ్స్, కర్నూల్ సీడ్స్, పాలమూరు సీడ్స్, కోహినూర్ సీడ్స్, ఆకాష్ సీడ్స్ తదితర బ్రాండెడ్ సీడ్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన రైతు సోదరులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ మంచి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాక్స్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ రావుల శ్రీనివాసరెడ్డి, తెలంగాణ సీడ్స్ స్టాఫ్ వీర, హరి, పవన్, వినోద్, వెంకట్, ఉపెందర్, రాకేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







